




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


సంపుటి : 24 | సంచిక : 103 | ది.20-6-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-







## అపూర్వ యోగా సంగమం



11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న
యోగా సమ్మేళనంలో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేస్తున్న...

గౌ॥ భారత ప్రధాని

# శ్రీ నరేంద్ర మోదీ గారికి

## స్వాగతం.. సుస్వాగతం...

మీకు దగ్గరలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025
కార్యక్రమంలో పాల్గొనండి

**ముఖ్య వేదిక**
RK బీచ్,
విశాఖపట్నం

యోగాంధ్ర

**తేదీ & సమయం**
21 జూన్, 2025
ఉదయం 5:30 గంటల నుండి

**యోగా డే కార్యక్రమాలు**

- ప్రధానితో పాటు విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగాసనాలు
- 50 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షకు పైగా ప్రాంతాల్లో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారు
- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు మన ప్రభుత్వ లక్ష్యం

యోగా ఆచరణ.. ప్రశాంత జీవనానికి సూచన

యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం

# ప్రైవేటు ఫీజులుం...!

● ప్రైవేటు బడుల్లో ఫీజుల నియంత్రణ ఏది...? ● ప్రతి ఏటా భారీగా ఫీజులు పెంపు ● కార్పొరేట్ స్కూల్స్ లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు ● యాజమాన్యల ఇష్టారాజ్యంతో తల్లిదండ్రులపై అధిక భారం ● ప్రైవేటు పాఠశాలలతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కయ్యారంటున్న పేరెంట్స్

**పిల్లల చదువులు పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు భారంగా మారాయి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పేరుతో నిలువుదోపిడీ చేస్తున్నాయి.ఎల్ కె జి నుంచి పీజి వరకు వసూళ్ల పర్వం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో లను సైతం ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలు ఉల్లంఘిస్తున్నారు. ఫీజులే కాకుండా డొనేషన్, కల్చరల్ యాక్టివి టీస్ పేరుతో పెద్దఎత్తున తల్లిదండ్రులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం చలనం లేదని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు.**








**మైలవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ లో"ఫీజుల జులుం" కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు.ఫీజుల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వాలు జారీ చేసిన నియమ నిబంధనలను కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఏ మాత్రం పాటించడం లేదు.

**భారీగా ఫీజులు వసూలు:** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు నర్సరీ నుంచి పదో తరగతి వరకు భారీగానే ఫీజులు వసూలు చేస్తున్నారు.యు కె జి వరకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు, 1 నుంచి 5వ తరగతి వరకు రూ.25 వేలు 6, 7, 8 తరగతులకు రూ.35 వేలు అలాగే 9, 10వ తరగతులకు రూ.40 వేల నుంచి రూ.45 వేల వరకు ఫీజులు తీసుకుంటున్నారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు పెంపుదల విషయంలో విద్యాశాఖ కళ్లు మూసుకుని వ్యవహరిస్తోందనీ, అందుకే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా చెలామణి అవుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఒకరిద్దరు ఉత్తమ మార్కులు తెచ్చుకుంటే వారి పేర్లతో పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చుకుని సామాన్య ప్రజల్లో ప్రభుత్వ విద్యాసంస్థలపై అపనమ్మకం పెంచేలా ప్రైవేటు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయి.ఇవన్నీ తెలిసి కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతుంది. పిల్లలపై తల్లిదండ్రులకున్న మమకారాన్ని ఆసరాగా చేసుకుని స్కూల్స్ యాజమాన్యాలు పెద్ద మొత్తం లో ఫీజులు దండుకుంటున్నాయి.

**ఫీజుల నియంత్రణ ఏది...?** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపుదలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం యాజమాన్యాల కు వరంగా మారింది. భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది.నేటికీ కార్యరూపం దాల్చలేదు.

**ఫీజులు చెల్లించకపోతే వేధింపులే:** ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను లేదా వారి తల్లిదండ్రులను వేధించడం, తరగతులకు హాజరు కాకుండా విద్యార్థులను అడ్డుకోవడం వంటివి చేస్తుంటారు.ఫీజుల కోసం పిల్లలను టార్చర్ పెడుతుంటారు.దీంతో వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

**టిసి ల కోసం కాళ్లు అరిగేలా తిరగాల్సిందే:** ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తున్న కొందరు తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతోనో లేదా జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు టిసి( ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్) కోసం పాఠశాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిందే.ఫీజు పెండింగ్ ఉందనో లేదా ఏదో ఒక సాకు చూపి టిసి ఇచ్చేందుకు జాప్యం చేస్తుంటారు.టిసి ఇవ్వడానికి కూడా డబ్బులు వసూలు చేస్తారు. ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ ఫీజుల నియంత్రణ ఉండేలా చర్యలు తీసుకోవాల ని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములుకండి

● జులై నుంచి ఆర్నెల్లపాటు విస్తృత జన జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తాం

● స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకు ఈగెల్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ ఈగెల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించడం జరుగుతోందన్నారు. జులై నుంచి ఆర్నెల్ల పాటు విస్తృతంగా ర్యాలీలు, వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) తరహాలో ప్రణాళిక రూపకల్పనకు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. వినూత్న ప్రచార సామగ్రితో పాటు ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్)తో పాటు హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములుకండి

● జులై నుంచి ఆర్నెల్లపాటు విస్తృత జన జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తాం

● స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకు ఈగెల్ భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ ఈగెల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించడం జరుగుతోందన్నారు. జులై నుంచి ఆర్నెల్ల పాటు విస్తృతంగా ర్యాలీలు, వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) తరహాలో ప్రణాళిక రూపకల్పనకు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. వినూత్న ప్రచార సామగ్రితో పాటు ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్)తో పాటు హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులను పర్యవేక్షించిన నగర పంచాయతీ చైర్పర్సన్



**తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** తిరువూరు నగర పంచాయతీ 9 వ వార్డులో గౌరవ శాసనసభ్యులు కొలకపూడి శ్రీనివాసరావు గారి ఆదేశాలతో వడ్లపూడి సింహాచలం ఇంటిదగ్గర జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ కొలికపోగు నిర్మల,, వార్డు అధ్యక్షులు తుళ్లూరి అనిల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంది శ్రీనివాసరావు.

## కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడు కలను వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ తిరువూ రు మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని,ఈ దేశానికి భవిష్య త్తులో ఆయన ప్రధాని కావాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు బొడ్డు ప్రకాష్ రావు, ఉప్పలపాటి లక్ష్మీ దాస్, డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, చక్రాల హరిబాబు, చిన్నంశెట్టి నాగేశ్వరరావు,గంధం శ్రీనివాసరావు, గరికపాటి నరసింహారావు, వేములపల్లి అనురాధ, యద్దనపూడి రాములు, దుగ్గిరాల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వికెఆర్ యోగా ర్యాలీ



**గన్నవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా గురువారం వి. కె. ఆర్ కాలేజీ లో యోగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యోగా ప్రాధాన్యత, శ్వాస మీద ధ్యాస, మంచి ఆరోగ్యం పొందడం గురించి వివరించారు. ప్రభుత్వం యోగాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జాషువా, రాంబాబు, ఆర్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల బతుకుల్లో ఆశాదీపం ముఖ్యమంత్రి సహాయ నిధి

- రూ.22.12 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,జూన్ 19 (వార్తాప్రభ) :** అనారోగ్యంతో, ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదల కుటుంబాలకు ఆసరాగా నిలిచి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారిని ఆదుకునేందుకు మంజూరైన రూ. 22.12 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఇతర నాయకుల సమక్షంలో 20 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలోని పేదలను, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అనారోగ్యం పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణం నిధులు మంజూరు చేయించి, మంచి వైద్య సహాయం అందించి వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా సీఎం చంద్రబాబు నాయుడు అండగా ఉండి ఆదుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కోటి రూపాయలుకు పైగా లబ్ధిదారులకు చెక్కులు అందించామని వెల్లడించారు. ప్రభుత్వ పరంగానే కాకుండా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా,అలాగే వ్యక్తిగతంగా కష్టాల్లో,బాధల్లో, అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సుభాష్ కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి:డా.చప్పిడి




**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకే గోవిందరాజు,విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్,శీతల పానీయాలు,సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు.డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెల్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు.క్లబ్ గవర్నర్ పెంకే.గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడి వేడిగా తినాలని, తలనొప్పి,జ్వరం, సాధారణ నొప్పులు, నొప్పులు, అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్ధ్యం,పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నీలపాల శ్రీనివాసరావు,డి సి టి కిరణ్ కుమార్,డిస్ట్రిక్ట్ చైర్మన్ వనుం ఉపేంద్రనాథ్, కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్,శ్రీదేవి,రజని గౌరి,కుమార్,పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు భద్రం, సి హెచ్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా పై అవగాహన .....డాక్టర్ మిధున



**కృత్తివెన్ను,జూన్ 19 (వార్తాప్రభ) :** డయేరియా వ్యాధి అనేది వాతావరణ మార్పు వర్షాలు నీటి కాలుష్యంతో ఈ డయేరియా వ్యాధి ప్రబలే అవకాశం ఉందని ముందస్తుగా వైద్యాధికారుల ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలనే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరిసిపూడి,మాట్లం గ్రామాలలో లోని అంగన్వాడి సెంటర్ల నందు మరియు స్కూల్స్ నందు వైద్యాధికారి బి.మిధున ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు జింక్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు చేతులు ఎలా కడుక్కోవాలి అనేదానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి. మిధున సూపర్వైజర్స్ కె. గంగాధర్ రావు ఈ. మీరమ్మా ఏ ఎన్ ఎం లు ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు పిల్లలందరికీ దంత పరీక్షలు



**తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చౌటపల్లి గ్రామంలో ఫ్లోరోసిస్ కమ్యూనిటీ సర్వే కార్యక్రమం నిర్వహించడం అయినది జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ బద్రీనాథ్ క్షేత్ర స్థాయి లో ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సర్వే తనిఖీ జరిగింది, స్కూల్స్ లోని పిల్లలందికి దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది తగు సూచనలు ఇవ్వడం జరిగిందినది మరియు స్థానికంగా మినరల్ వాటర్ ప్లాంట్స్ ఇన్స్పెక్షన్ చేయటం జరిగినది మరియు స్థానిక అంగన్వాడి కేంద్రం ను సందర్శించి కేంద్రంలోని పిల్లలకు దంత పరీక్షలు చేయడమైనది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైసర్ మధుసూదనరెడ్డి LT కాంతారావు, anm అరుణ, ఆశ ఉషారాణి పాల్గొన్నారు

## యోగాంధ్ర విజయవంతనికి కాగిత సమీక్ష






**పెడన,జూన్ 19 (వార్తాప్రభ) :** ఆమదాలవలస నియోజకవర్గం పొందూర్ మండలం ఎంపీడీఓ ఆఫీస్ నందు ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఆమదాలవలస నియోజకవర్గ పరిశీలకులు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు యోగాంధ్ర విజయవంతంకి చేపట్టవలసిన చర్యల గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాగిత అన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవి కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. రేపు అనగా (20-06-25) శుక్రవారం ఉదయం 07:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మర్లపాలెం హౌసింగ్ కాలనీ, మెట్లపల్లి, కొత్తగూడెం, చింతగుంట, కంద్రిక, చిక్కవరం, ఉష స్పిన్నింగ్ మిల్, జై శ్రీ పాలిమర్స్, గొల్లనపల్లి, బిబి గూడెం, ప్రాంతాలలో సరఫరా నిలిపివేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.




వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 24 | సంచిక : 103 | ది.20-6-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే అదనపు ప్రోత్సాహకాలు

- యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన ప్రధాన అంశం కావాలి
- అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు..అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలి
- రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 7వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టాలని సూచన



**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు, ప్రాజెక్టులకు అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే ఆయా ప్రాంతాలు కూడా అభివృద్ధి అవుతాయని.. స్థానికులకు ఉపాధి లభిస్తుందని తద్వారా అన్ని చోట్లకూ సంపద విస్తరిస్తుందని అన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 7వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలియజేసింది. ఈ పెట్టుబడుల ద్వారా 30,270 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన 7 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 4.73,969 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

**అన్ని ప్రాంతాలు సమానాభివృద్ధి..** రాష్ట్రంలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ప్రాజెక్టుల్లో స్థానికులకే ఎక్కువ ఉద్యోగాలు దక్కాలని, అందుకు యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పన కూడా ప్రధాన అంశం కావాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ సమాన అభివృద్ధి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా ఏర్పాటు అయ్యేలా ప్రణాళిక చేస్తున్నట్టు వెల్లడించారు. భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశిత గడువులోగా యూనిట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. వీటిని వినియోగించుకుని ఒన్ ఫ్యామిలీ- ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలో ఏర్పాటు అయ్యే పరిశ్రమలు, ప్రాజెక్టులు, పెట్టుబడులు, కల్పించే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో పొందుపర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే క్లస్టర్ల వారీగానూ ఈ పరిశ్రమల మ్యాపింగ్ జరగాలని సీఎం సూచించారు.

**ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు..** పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని వీటిని వినియోగించుకుని ఔత్సాహికులు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు పాపికొండలు వద్ద బోట్ టూరిజం లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే విశాఖతో పాటు రాష్ట్రంలోని ఇతర తీరప్రాంతాల్లో లగ్జరీ బోట్, క్రూజ్ షిప్ లను ఆపరేట్ చేసేలా ఆయా సంస్థలతో చర్చించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో ఒప్పందం చేసుకున్న వివిధ సంస్థలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టుల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు జరగాలని, ఏడాదికి కనీసం 25 సమావేశాలు జరిగేలా కార్యాచరణ ఉండాలని సీఎం సూచించారు.

**7వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు..** రేమండ్ రూ.1,201 కోట్లు, 6,571 మందికి ఉద్యోగాలు(వివిధ ప్రాంతాల్లో) జి.ఇన్ఫ్రా ప్రెసీజియన్స్ లిమిటెడ్ రూ.1150 కోట్లు, 299 మంది ఉద్యోగాలు(అనంతపురం) సంగం డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.130 కోట్లు, 400 మంది ఉద్యోగ, ఉపాధి(తిరుపతి) కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1583 కోట్లు, 8000 ఉద్యోగాలు - 3 దశల్లో(విశాఖపట్నం) 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.224 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు (తూర్పు గోదావరి) ఏబీఐఎస్ ప్రొటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లు, 790 మందికి ఉద్యోగాలు (చిత్తూరు) రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1622 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు (ఓర్వకల్లు) మెల్గాన్ లైజర్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పీ రూ.225 కోట్లు, 350 మందికి ఉద్యోగాలు (ఏలూరు) పావని హోటల్స్ లెమన్ ట్రీ ప్రీమియర్ రూ.80 కోట్లు, 300 మందికి ఉద్యోగాలు ( తిరుపతి) గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ రూ.145 కోట్లు, 250 మందికి ఉద్యోగాలు (అమరావతి) బెర్రీ అల్లోస్ లిమిటెడ్ రూ.573 కోట్లు, 320 మందికి ఉద్యోగాలు.(శ్రీ సత్యసాయి జిల్లా) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,323 కోట్లు, 540 మందికి ఉద్యోగాలు. (కడప) అదానీ రెన్యువబుల్ ఎనర్జీ ఫిఫ్టీ వన్ లిమిటెడ్ రూ.8,010 కోట్లు, 3,500

# 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ భేష్...

- సీఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు
- లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టీబీఐజీసీ ప్రతినిధులు



**న్యూఢిల్లీ,జూన్ 19 (వార్తాప్రభ) :** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. 1997-2007 మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన... వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ ను స్థాపించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌కు తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ముఖ్య అంశాలను తెలియజేస్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సీఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. "భారత్ ఫ్యూచర్ సిటీ," "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ," "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ" వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలులో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టి.బి.ఐ.జి.సి ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని పరస్పరం మార్చుకున్నారు. సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఏ.పి.జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

# 7295 బస్సులు,5 లక్షల మంది ప్రజలు


- సచివాలయం యూనిట్ గా బస్సుల తరలింపు
- 26 కి.మీ.మేర యోగా విన్యాసాలు చేసేలా ఏర్పాట్లు
- ప్రజల కోసం భారీగా ఆహారం,మంచినీటి ఏర్పాట్లు
- 4 వేల టాయిలెట్లతో స్వచ్ఛతకు ప్రాధాన్యత
- యోగాంధ్ర ఏర్పాట్లపై విశాఖలో వరుస సమీక్షలు చేసిన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ...




**విశాఖపట్నం, జూన్ 19 (వార్తాప్రభ) :** యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చే లక్షలాది మంది ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపడుతుంది ప్రభుత్వం...సుమారు ఐదు లక్షల మంది ప్రజలు తరలివస్తారని అంచనా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ..గురువారం(ఈరోజు)ఉదయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు(యోగాంధ్ర) కార్యక్రమం విజయవంతం పై వరుస సమీక్షలు చేశారు మంత్రి...ముందుగా విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో సహచర మంత్రులతో కలిసి పార్టీ నేతలకు పలు అంశాలపై సూచనలు చేశారు...ఉదయం 6.30 కు కార్యక్రమం ప్రారంభం కానుండటం తో గం.5.30 లోపు ప్రజలంతా వారికి కేటాయించిన కంపార్ట్మెంట్ లకు చేరుకునేలా చూడాలని 5.45 గంటల తర్వాత ప్రజలను అనుమతించడంలో ఇబ్బందులు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు..ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా కొంత ముందుగానే ప్రజలను అనుమతించరని తెలిపారు. ఆ తర్వాత ఏయూ కన్వెన్షన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మంత్రి నారాయణ....రవాణా, ఫుడ్ కమిటీలోని సభ్యులతో సమావేశయ్యారు...ఒక్కో సచివాలయాన్ని ఒక యూనిట్ గా తీసుకుని ప్రజలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు..ప్రైవేట్ వాహనాలు,ఆటోలు కాకినాడ మొత్తం 7295 బస్సులను ప్రజల కోసం ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు..అయితే బస్సులను ఒకేసారి కాకుండా ట్రాఫిక్ కు తగినట్లుగా చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు...ఇక్కడి నుంచే సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు మంత్రి. ఆ తర్వాత విశాఖపట్నం పోలీస్ కమిషనర్ సంకబ్రత బాగ్చీ తో సమావేశమయ్యారు..పెద్ద ఎత్తున బస్సుల్లో ప్రజలు తరలి వస్తుండటంతో తగిన పార్కింగ్ ఏర్పాట్లు,ఒకేసారి బస్సులు వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని సీపీ బాగ్చి కి సూచించారు...కార్యక్రమం ముగిసి తిరిగి వెళ్లేటప్పుడు కూడా బస్సులను ట్రాఫిక్ కు అనుగుణంగా పంపించాలని...రద్దీకి అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.

# ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం

- కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి : చంద్రబాబు



**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. "మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు "అని చంద్రబాబు అన్నారు.

# కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయతో మంత్రి లోకేశ్ భేటీ

- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి
- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చేయూత ఇవ్వాలని కోరిన లోకేశ్
- రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్ల ఏర్పాటుకు అభ్యర్థన



**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువ జన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్ తో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నా యి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. క్రీడల అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూతను అందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో హాకీ, షూటింగ్ లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పా టు చేయండి.

# జగన్ శవ రాజకీయాలుతో హింసను ప్రోత్సహిస్తూ ప్లే కార్డులు ప్రదర్శించడం దుర్మార్గం

- అంబటిను వెంటనే అరెస్ట్ చేయాలి...
- రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి ,జూన్ 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అరాచక శక్తులు ప్రోత్సహించడానికి జగన్ పర్యటనలు చేస్తున్నారని, శవరాజకీయాలు చేయటమే జగన్ కు అలవాటుగా మారిందని శవ రాజకీయాలు చేయడానికి పరామర్శల పేరుతో వెళ్లి ఇద్దరుని శవాలుగా జగన్ మార్చి వేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా విమర్శించారు. అమరావతిలో గుర-ువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఇప్పుడు జగన్ పరామర్శించడం ఏమిటాని ఆయన ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి సత్తనపల్లికు 82 కిలోమీటర్ల దూరాన్నికి జగన్ పర్యటన 10 గంటల సమయం పట్టిందని ఆయన విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తాడేపల్లి నుండి కృష్ణాయపాలెం గ్రామం మధ్య 5 కిలోమీటర్లు దూరానికి జగన్ హెలికాప్టర్లో లో పర్యటన చేయటం విచిత్రంగా ఉందని ఆయన అన్నారు, జగన్ పర్యటనలో విచిత్రమైన పోస్టర్లు కనిపించాయని నరుకుతాము, చంపుతాము అని పోస్టర్లు ఏర్పాటు చేయటం దుర్మార్గమన్నారు. అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నావా? అని అరాచక శక్తులు నువ్వు ప్రోత్సహించడానికి జగన్ పర్యటన చేస్తున్నాడని ఆయన విమర్శించారు. జగన్ కళ్ళల్లో ఆనందం కోసం కొందరు పోలీస్ అధికారులు ఎలాంటి తప్పు చేయని చంద్రబాబును అన్యాయం అరెస్టు చేయడం, తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్ట్ చేయించినపుడు జగన్ ఆనందం పడ్డారా ? అని ఆయన ప్రశ్నించారు. అది కరెక్ట్ అయితే ఇది కూడా కరెక్టేనని దీనిపైన డిబేట్ కు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని రమ్మని ఆయన సవాల్ విసిరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టిన వైసీపీ సైకో బ్యాచ్ కి ఇంకా సిగ్గు రాలేదని ఆయన అన్నారు. జగన్ పల్నాడు పర్యటనలో విధ్వంసం సృష్టించారని వైసీపీ నేత అంబటి పోలీసులపై ఎగబడి బెదిరించిన అంబటి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డీజీపీకి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# చెవిరెడ్డి, వెంకటేశ్‌లను కస్టడీకి ఇవ్వండి: కోర్టులో సిట్ పిటిషన్

**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** మద్యం కేసులో అరెస్టయిన వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేశ్‌లను సిట్ అధికారులు కస్టడీ కోరారు. ఈ మేరకు విజయవాడలోని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇద్దరినీ 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో సిట్ పేర్కొంది. ప్రస్తుతం చెవిరెడ్డి, వెంకటేశ్ విజయవాడలోని జిల్లా జైల్లో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా

- కాళేశ్వరం విషయంలో తనపై బురదచల్లడం సరి కాదు
- బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్,జూన్ 19 (వార్తాప్రభ) :** కాళేశ్వరం విషయంలో తనపై బురదచల్లడం సరికాదని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పారు. 'కాళేశ్వరం అంశంలో తన పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కమిషన్ విచారణ త్వరగా ముగుస్తుందన్న నమ్మకం లేదు. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లివ్వాలి. ఆ ప్రాజెక్టు కేసీఆర్ నిర్మించింది కాదు..ప్రాణహిత-చేవెళ్ల రీడిజైన్ చేసి కాళేశ్వరం కట్టారు. అన్ని సమీక్షల తర్వాతే దానిపై కొలిక్కి వచ్చాం" అని ఈటల తెలిపారు.

# ఎడిటోరియల్

## జగన్ ది పెద్ద ప్లానే కదా !

వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ పెద్ద ప్లాన్ లో ఉన్నారా అన్న చర్చ సాగుతోంది. ఆయన వ్యూహాలు కార్యాచరణను చూస్తే కనుక ఇలాంటిదేదో ఉందని అనిపిస్తోంది. ఇంతకీ విషయం ఏమిటి అంటే జగన్ ఇపుడు ఏమి మాట్లాడుతున్నాడో కూటమి నేతలకు అసలు అర్థం కావడం లేదు అంటున్నారు. సాధారణంగా కూటమి అధికారంలో ఉంటే మరో బలమైన సామాజిక వర్గంగా ఉన్న రెడ్డీలు భయపడతారు కానీ ఈసరి సీన్ రివర్స్ లో ఉంది అని అంటున్నారు. ఇక వైసీపీ అధికారంలో ఉన్నపుడు అమరావతి రాజధాని కమ్మ వారి కోసమే అని ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అంతే కాదు వైసీపీ అధికారంలో ఉన్నపుడు వైసీపీలో చాలా మంది ఫైర్ బ్రాండ్ లీడర్స్ ఉండేవారు. వారంతా అప్పటి ప్రతిపక్షం అయిన టీడీపీ మీద హాట్ కామెంట్స్ చేసేవారు. వల్లభనేని వంశీ కొడాలి నాని వంటి వారు రెచ్చిపోతూ ఒక స్థాయి దాటి కూడా మాట్లాడేవారు. వారు చేసే విమర్శలు కూడా సభ్య సమాజంలో చాలా మంది జీర్ణించుకోలేని విధంగా ఇబ్బందిగా ఉండేవని అంటారు. ఇలా ఆనాడు వారు చేసిన విమర్శల ఫలితంగా హద్దూ అదుపూ లేని నోటి దురుసు వల్ల జైలు పాలు అవుతున్నారు. చాలా మంది నేతలు బొక్క బోర్లా పడ్డారు కూడా అని అంటున్నారు. ఇక ఏపీలో చూసుకుంటే రాజకీయ వైరంతో పాటు సామాజిక వైరం కూడా పెద్ద ఎత్తున సాగుతూ వస్తోంది. ఇది దుష్పరిణామాలకు దారి తీసేలా ఉన్నా కూడా ఎందుకో అది అలా కంటిన్యూ అవుతోంది అని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసుకున్నపుడు ఏపీలో 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమికి మొత్తం ఏపీలోని కమ్మ వారి జనాభాలో 98 శాతం ఓటు వేశారు అని అంచనాలుగా చెబుతారు. అంటే ఇది చాలా అరుదైన సందర్భం అన్న మాట. ఒక కులం గంపగుత్తగా ఎపుడూ ఒక పార్టీకి ఓటేయదు. కానీ ఏపీలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇలా జరుగుతోంది అని సరిపెట్టుకోవాల్సిందే అంటున్నారు. వారు ఎందుకు వేశారు అంటే వైసీపీకి తాము టార్గెట్ అయ్యామన్నది గుర్తించే అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ తానుగా చేసుకున్న తప్పులే ఉన్నాయని కూడా చెబుతారు.

ఇక కమ్మ వారి దెబ్బ ఎలా ఉంటుందో తొలిసారి వైసీపీ 2024 ఎన్నికల్లో చవి చూసింది అని అంటున్నారు. దాంతో ఇన్నాళ్ళు వైసీపీ లోపలన అంతర్మథనం చెందినా కూడా సత్తెనపల్లి రెంటపాళ్ళ పర్యటనలో జగన్ నోటి వెంట వచ్చిన మాటలను చూస్తే కనుక కమ్మ వారి వైపు ఆయన సానుకూలంగా మాట్లాడారు అని అంటున్నారు. నిజానికి చూస్తే పల్నాడు ప్రాంతంలో రెడ్డి సామాజిక వర్గం ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. రాజకీయంగా వారే ముందుండి అన్నీ నడుపుతారు. అలాంటి మరో బలమైన సామాజిక వర్గం ఆధిపత్యం ఉన్న ప్రాంతానికి జగన్ వెళ్ళి అక్కడ కమ్మల గురించి జగన్ మాట్లాడడమే రాజకీయ విశేషంగా చూస్తున్నారు. ఇది ఒక విధంగా చెప్పాలీ అంటే పక్కా రాజకీయ వ్యూహంగానే అంతా అంటున్నారు. తమ పార్టీకి చెందిన కమ్మ వారిని ఎందుకు వేధిస్తున్నారు అని జగన్ సూటిగానే చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ విధంగా ఆయన కమ్మ సామాజిక వర్గం వైపు సాఫ్ట్ కార్నర్ తీసుకున్నట్లుగా తన వైఖరిని తేటతెల్లం చేశారు అని అంటున్నారు. ఇలా సడెన్ గా జగన్ నోటి నుంచి ఒక బలమైన సామాజిక వర్గానికి అనుకూలంగా మద్దతుగా వ్యాఖ్యలు రావడం మీద చర్చ సాగుతోంది. అసలు జగన్ ఎందుకు ఈ విధంగా మాట్లాడాల్సి వచ్చిందో ఆయన వ్యాఖ్యల వెనక అర్థమేంటి అన్నది ఎవరికీ అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఇక చూస్తే కనుక తాను అధికారంలో ఉన్నపుడు కమ్మ వారిని దగ్గరకు రానీయకుండా జగన్ వ్యవహరించారు అని టీడీపీ కూటమి నేతలు అంటున్నారు. కమ్మ సామాజిక వర్గం మీద కక్ష కట్టినట్లుగా ఆనాడు వైసీపీ ఏలుబడిలో వ్యవహరించారు అని కూడా గుర్తు చేస్తున్నారు. అలాంటిది ఇపుడు వారి మీద ప్రేమ ఎక్కువ అయినట్లుగా జగన్ తాజా కామెంట్స్ ఉన్నాయని ఎకసెక్కమాడుతున్నారు. అయితే ఏపీ పాలిటిక్స్ లో కమ్మ వారి పవర్ ఏమిటి అన్నది జగన్ కి 2024 ఎన్నికల తరువాత తెలిసి వచ్చిందని అంటున్నారు. ఏపీలో ప్రధానమైన సామాజిక వర్గంలో పెట్టుకుంటే రాజకీయంగా ఎంతటి ఇబ్బందులు వస్తాయో కూడా ఆయనకు బాగా అర్థం అయిన మీదటనే ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉంటారని అంటున్నారు. మరి ముందు ముందు జగన్ తన పార్టీ పరంగా ఆ సామాజిక వర్గానికి ఇచ్చే ప్రాధాన్యతను బట్టి మాత్రమే వైసీపీ స్టాండ్ ఏమిటి చూడాలని అంటున్నారు.

# అన్ని ధర్మాల కన్నా హిందూ ధర్మం అందరూ ఆచరించదగ్గ సనాతనమైనది

**బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ..**







**చెరుకుపల్లి మండలం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ పరిధిలోని చెరుకుపల్లి మండలం కామినేని వారి పాలెం గ్రామ ధార్మిక సమితి సమావేశం గ్రామ దేవత నెల్లిమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం ప్రపంచంలో మిగతా అన్ని ధర్మాల కన్నా సనాతనమైనదని,అందరూ ఆచరించి తగిందని, నిత్య నూతనమైనదని అలాంటి తల్లి లాంటి హిందూ ధర్మాన్ని వదిలి పరమతానికి మన హిందువులు వెళ్లకూడదని తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు అందరూ ఆ విషయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి మతమార్పిడులు జరగకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ,చింతల మురళీకృష్ణ, పీటా శ్రీనివాసరావు, నాగరాజు ,వెంకటేశ్వర్లు, సాయిబాబు, ఈవూరు వెంకటేశ్వరరావు ,బొర్రు శ్రీను, శ్రీకాంత్ ,కాటూరి రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ స్థాయి సిబ్బందికి డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ శిక్షణ ఇవ్వాలి

***విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్***

**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గతేడాది 2024 ఆగస్టు, సెప్టెంబర్ లో భారీ వర్షాలు సంభవించి, వరదలు వచ్చినందున, ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీషా ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాలు మరియు కొండవాలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లకు డిజాస్టర్ రిస్క్ రెడక్షన్ ట్రైనింగ్ నిర్వహించాలని ఆదేశించారు ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్. అందులో భాగంగా ఫస్ట్ ఎయిడ్, సెర్చ్ అండ్ రెస్క్యూ, ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్, ఎమర్జెన్సీ ఫీడింగ్ అండ్ వెల్ఫేర్, కమ్యూనికేషన్ అండ్ డామేజ్ అసిస్టెంట్ తదితర అంశాలతో కూడిన ట్రైనింగ్ ప్రతి వర్డ్ అధికారికి ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి ఈ శిక్షణ అందించాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 23 లో తట్టు ప్రాంతాలు మరియు వరద ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని, జోనల్ కమిషనర్లు తమ తమ పరిధిలోగల లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి సిబ్బందితో మోక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించి వరదలు, భారీ వర్షం కురిసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు ముందుగానే నిర్ధారించుకోవాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరానగర్ కాలనీ, రామకృష్ణాపురం, ఉడా కాలనీ, రాజరాజేశ్వరి పేట, ఆంధ్రప్రభ కాలనీ, మధ్యకట్ట,ఎల్బీఎస్ నగర్, లూనా సెంటర్, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, సుబ్బరాజు నగర్, దేవినగర్, పటేల్ నగర్, జ్యోతి నగర్, ఊర్మిళా నగర్, పాత రాజరాజేశ్వరి పేట, మిల్క్ ఫ్యాక్టరీ ఏరియా, రాజరాజేశ్వరి నగర్, మహానాడు రోడ్, బ్యాంక్ కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, కృష్ణలంక, రామలింగేశ్వర నగర్ ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలుగా గుర్తించారు, అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

***రూ20,000 వేలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి. భవాని***

**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి కి కోర్టువారు సరైన శిక్ష విధించారని నగర పోలీసులు తెలిపారు. వారి వివరాలు ప్రకారంమాచవరం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది ఫోటోగ్రాఫర్ గా జీవనం సాగిస్తున్నాడు. భార్య టీచర్ జాబ్ కోసం శిక్షణ తీసుకునే క్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాకు చెందిన బొల్లవరపు ప్రసాద్ (36) అనే వ్యక్తి పరిచయమైయ్యాడు. ఇంటిలో మనిషిగా ఉంటూ ఉండేవాడని, అప్పుడప్పుడు ఇంటికి వస్తుండేవాడని, ఫిర్యాది కుమార్తె టెన్త్ క్లాస్ చదువుతుందని కొద్ది రోజులు ఆ బాలిక ఎవ్వరితో మాట్లాడకుండా ముభావంగా ఉంటున్నట్లు గ్రహించారు. ఏమిటా అని తల్లిదండ్రులు అరా తీశారు. గత డిసెంబర్ నెలలో ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో ప్రసాద్ అంకుల్ ఎక్కడపడితే అక్కడ అసభ్యకరంగా తాకినట్లు, ఎవరికైనా చెపితే మీ అమ్మ నాన్నలను చంపుతాను అని చెప్పి బెదిరించినట్లు బాలిక వివరించింది. ఆ సంఘటనపై మాచవరం పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసు వారు పొక్సో యాక్ట గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు. ధర్యాప్తు అనంతరం నిందితుడైన భద్రది కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాకు చెందిన బొల్లవరపు ప్రసాద్ (36 ) న్యాయస్థానం నుండి బెయిల్ తెచ్చుకున్నారు. అనంతరం పోలీస్ వారు చార్జ్ షీట్ ఫైల్ చేశారు. విచారణ అనంతరం నిందితుడు అయిన బొల్లవరపు ప్రసాద్ (41 సం) పై ఐదేళ్ల తరువాత నేరం ఋజువైనందున గురువారం తేదీన విజయవాడ పొక్సో కోర్టు జడ్జి శ్రీమతి వి.భవానీ నిందితుడుకి 3 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష ,రూ 20000 వేల రూపాయలు జరిమాన విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి.కృష్ణ వేణి , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు, అప్పటి మాచవరం ఎస్.ఐ. రమేష్ , మాచవరం మహిళా ఎస్.ఐ.అనూష , సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ నిర్మూలన

**- వ్యాధికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు - గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఇబ్రహీంపట్నం, జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చని.. జూన్ 19 నుంచి పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్-వ్యాధి సమగ్ర సమాచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, మ్యాన్యువల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందని.. ఇది అంటు వ్యాధి కాదని వివరించారు. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్న వ్యక్తి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సకాలంలో గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా రోగి జీవన నాణ్యతను పెంచొచ్చని పేర్కొన్నారు. రాబోవు తరాలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించాలంటే సరైన అవగాహన ముఖ్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్‌పర్సన్ సీహెచ్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీటీడబ్ల్యూవో విజయశాంతి, ప్రోగ్రాం అధికారి డా. మాధవి, వైద్యాధికారులు డా. పద్మావతి, డా. విజయకుమార్, నోడల్ అధికారి డా. నవీనా, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి నియోజకవర్గ టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగాఆంద్రాజు శ్రీనివాసరావు,లంకా రత్నారావు నియామకం.



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)** చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావుని మరియు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావుని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు,లంకా రత్నారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విద్య ఐటీ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కి నియోజవర్గ పార్టీ పెద్దలకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ మాకు బాధ్యతతో అప్పజెప్పిన పనిని సక్రమంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

# జాతీయ రెజ్లింగ్ పోటీలకు బి కుమార్ ప్రాతినిధ్యం




**విజయవాడ పశ్చిమ, జూన్ 19.(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 20 నుంచి 23 వరకు నాగపూర్ లో జరిగే అండర్ -15 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టుకు బి.కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల రాజమండ్రి లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కుమార్ 41 కేజీల విభాగం లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు టి శేషయ్య, కరెస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి జి బాబా విజయ్ కుమార్,కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు,పాఠశాల పి ఇ టి ఎం.వి. సత్య ప్రసాద్ అభినందించారు.

# మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ.సీ అందజేత

**కూటమి నేతలతో కలిసి అందించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ.( లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 48 వ డివిజన్ చిట్టినగర్ కు చెందిన జీ మధు (33) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు. రూ 1 లక్ష 80 వేల ఎల్.ఓ.సీ మంజూరు కావడంతో బాధితుడి సోదరుడు వాసుకు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు తిరుపతి అనూష, దేవిన హరిప్రసాద్, పగడాల కృష్ణ, వై విశ్వేశ్వరరావు,గన్నవరపు శ్రీనివాస్ ,మంగళపురి మహేష్, పోలవరపు దుర్గారావు, అలీ, సప్పా శ్రీనివాస్, దొడ్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు ఆధ్యాత్మికతకు అడ్డంకులు


**భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారుల చర్యలు**





**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయ అధికారులు ఆక్రమణలు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఆక్రమణలే ఆధ్యాత్మికత కు అడ్డంకి ఆధ్యాత్మిక కేంద్రమైన ఇంద్రకీలాద్రి ప్రాంతంలో ఆక్రమణలు ఆధ్యాత్మిక వాతావరణంను దెబ్బతీసి, ఆధ్యాత్మికతకు అడ్డంకి గా ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగిస్తేనే మంచిదని దేవస్థానం ఈవో వి. కె. శీనానాయక్ అన్నారు. దుర్గాఘాట్ నుండి కేశ ఖండన శాల వైపు రావడానికి జాతీయ రహదారి దాటకుండా నిర్మించిన అండర్ పాస్ దారిలో హాకర్లు ఆక్రమించుకుని భక్తులకు దారి లేకుండా చేసిన విషయం గమనించి, ఒక గంటలో పరిస్థితి మార్పు రావాలని శీనా నాయక్ సిబ్బందిని ఆదేశించారు. ఈవో ఆదేశాలు ప్రకారం దేవస్థానం సిబ్బంది ఆక్రమణలు తొలగించి, భక్తులు నడవటానికి మార్గం ఏర్పాటు చేశారు. వెంటనే రంగంలోకి దిగి భక్తులకు ఇబ్బంది లేకుండా చేసిన సిబ్బందిని ఈవో అభినందించారు.

# చీమ సందేశం




అందరినీ విమర్శిస్తే
మనశ్శాంతే దక్కేనా!
కన్నవారిని విస్మరిస్తే
జీవితాలు వర్ధిల్లేనా!
లోపాలను వెదకుతుంటే
సత్సంబంధాలు కుదిరేనా!
క్షమాగుణమే క్షీణిస్తే
పగ,ప్రతీకారాలు తగ్గేనా!
క్రమశిక్షణే లోపిస్తే
భవిష్యత్తు బాగుండేనా!
దురాలవాట్లు అలవడితే
సద్గుణాలే ఉదయించేనా!
రాగద్వేషాలకు తావిస్తే
సమైక్యత సిద్ధించేనా!
కోపతాపాలు ఉద్భవిస్తే
ఆరోగ్యం చేకూరేనా

**గద్వాల సోమన్న,**
9866414580

# సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి రామకృష్ణ.

**బండి ప్రజాసేవకు ప్రతిఫలమిది...... రాయపాటి అరుణ.**





**మచిలీపట్నం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కూటమి నేతలు, నాయకులు అంతా కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. బుధవారం కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా బండి రామకృష్ణ బైపాస్ రోడ్ లోనీ సత్య కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు నగరమంతా జనసేన పార్టీ జెండాలతో అలంకరించారు. పలు ప్రధాన కూడలిలో బండి రామకృష్ణ కు శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. మొదటగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలు భారీ ర్యాలీ గా మూడు స్తంభాల సెంటర్ నుండి కోనేరు సెంటర్, రేవతి సెంటర్ ,బస్టాండ్ సెంటర్, జిల్లా కోర్టు సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా బైపాస్ రోడ్ లోని సత్య కన్వెన్షన్ లోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. బండి రామకృష్ణ కృష్ణాజిల్లా సహకారం మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తనపై నమ్మకంతో చైర్మన్ గా నియమించారని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గంలో పయనిస్తూ రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిని తనకు ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వ నాయకులకు ముఖ్యంగా జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కృష్ణాజిల్లా అభివృద్ధికి కూటమినేతలంతా కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. చైర్మన్ నియమితులైన బండి రామకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు. కష్టం తెలిసిన వ్యక్తిగా రైతుల కష్టాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించాలని కొల్లు రవీంద్ర కోరారు. 2024 ఎన్నికలలో తను పోటీ చేసే స్థానాన్ని తృణప్రాయంగా వదిలి కూటమి ప్రభుత్వం గెలుపుకి కృషి చేసిన వ్యక్తులలో బండి రామకృష్ణ ఒకరిని అన్నారు. కూటమి నాయకులు అందరూ శ్రమించి కూటమి ప్రభుత్వంను అధికారంలో నిలబెట్టి వైసీపీ పార్టీ నాయకులను ఇంటికి పరిమితం చేశారని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణాజిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా నియమితులైన బండి రామకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు. బండి రామకృష్ణ చేసిన ప్రజాసేవకు ఇది ప్రతిఫలం అన్నారు. జనసేన పార్టీ గెలుపుకు శ్రమించి అధికారంలోకి తీసుకువచ్చిన కృష్ణాజిల్లా నాయకులలో బండి ఒకరిని ,ఈ సందర్భంగా రామకృష్ణ ప్రజలకు చేసిన సేవలను కూటమి నాయకులకు తెలియజేశారు. వ్యాపారాలను వదిలి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రజలకు సేవ చేయాలనే మంచి లక్ష్యంతో రాజకీయాలలోకి వచ్చారన్నారు. ప్రతి రైతు సమస్యను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన పార్టీ అవనిగడ్డ శాసనసభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, పామర్రు శాసనసభ సభ్యులు కుమార్ రాజా, పెడన శాసనసభ సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ శాసనసభ సభ్యులు వెనిగండ్ల రాము, గన్నవరం శాసనసభ సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, పెనమలూరు శాసనసభ సభ్యులు బోడే ప్రసాద్, ముడా చైర్మన్ , కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ , ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, జనసేన పార్టీ మచిలీపట్నం టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో రోడ్లు ఆక్రమణలు నియంత్రణ చర్యలు చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు, వీఎంసీ సిబ్బంది





**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో అన్ని రకాల వ్యాపారులు రోడ్డుపై ఆక్రమణలు తమ హక్కుగా భావిస్తున్నారు. ఇలాంటి ఆక్రమణలు వల్ల నిత్యం ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడుతుంది. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎన్ని సార్లు హెచ్చరించినా స్థానికులు పట్టించుకోవడంలేదు. చివరకు విసుగు వచ్చిన ట్రాఫిక్ పోలీసులు, వీఎంసీ అధికారులు గురువారం స్వయంగా రంగంలోకి దిగారు. ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ సూచన ప్రకారం ,వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు ఆదేశాలతో వన్ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వరరావు , ఆర్ఎస్ఐ శ్రీధర్ , వారి సిబ్బందితో ఒకవైపు, అలాగే మునిసిపల్ ఆఫీస్ ప్లానింగ్ అధికారి నేతాజీ ,తారాపేట ఏరియా అధికారి కిరణ్ ఆధ్వర్యంలో తారా పేట, అమ్మ హోటల్ రోడ్డు, బి ఆర్ నగర్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు నియంత్రణ చర్యలు చేపట్టారు. ట్రాక్టర్, ఇంటికి సంబంధించిన పాత తలుపులు, చెక్కలను రోడ్డుపై ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే విధంగా ఉంచిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అలా రోడ్డుపై అడ్డగోలుగా తమ వ్యాపార వస్తువులు పెట్టిన యజమానులకు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డుపై పాదచారులకు ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డుపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన కొన్ని వస్తువులను ఆటోలలో తారా పేట ఏరియా సచివాలయం ప్రాంగణానికి తరలించారు.

## వైస్ చైర్మన్ శ్రీనివాసరావు కు మెప్మా సత్కారం



**ఇబ్రహీంపట్నం, జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన చుట్టుకుదురు శ్రీనివాసరావు కు మెప్మా సభ్యులు గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను శాలువ,పుష్ప గుచ్ఛం తో ఘనంగా సన్మానం చేశారు. అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు శ్రీనివాస్ కు చైర్మన్ లభించడం తమ అందరికీ ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఎల్లవేళలా మెప్మా సిబ్బందికి,ఆర్పీలకు సహకరిస్తూ ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తారానికి సాయశక్తుల తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఎం శ్రీధర్, సి.ఓ లు వెంకన్న, వెంకట నరసమ్మ మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# దేశం కోసం జీవితాలను పణంగా పెట్టే కుటుంబ వారసుడు రాహుల్ గాంధీ

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్**

**కొండపల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**



**ఇబ్రహీంపట్నం,జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**దేశం కోసం జీవితాలను పణంగా పెట్టే కుటుంబ వారసుడు,ప్రజల కోసం పోరాడుతున్న యోధుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్.కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తమ నాయకుడి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ గాంధీ కుటుంబాల త్యాగాల గురించి గుర్తుచేసుకున్నారు.రాహుల్ చిన్న వయసులోనే వారి నాయనమ్మ ను మరియు వారి తండ్రి ని పోగుట్టుకున్న కూడా ఏ మాత్రం వెనుక అడుగు వెయ్యకుండా ఈ దేశం కోసం తన జీవతాన్ని పణంగా పెట్టి ప్రజల కోసం పోరాడుతున్న యోధుడని కొనియాడారు.ఓసారి ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా ఏ మాత్రం ఆశ పడకుండా పదవి త్యాగం చేసి పార్టీ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమము కోసమే వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజానీకానికి అండగా నిలిసిన మహానాయకుడని అన్నారు.పార్టీ బలోపేతం అవుతుందని,మనం అందరూ కష్టపడి పనిచేసి ప్రభుత్వం తీసుకొనే ప్రజావ్యతిరేక విధానాల పై పోరాడాలని,అలాగే కొత్తగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం పత్రం అందుకుంటున్న అధ్యక్షులు గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఇన్ ఛార్జ్ మువ్వా మోహనరావు,పీసీసీ ప్రధాన కార్యదరిశి పరసా రాజీవ్ రతన్,జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం మరియు తిరువూరు నియోజకవర్గల ఇన్చార్జిలు లైన కర్నాటి అప్పారావు,మేడ సురేష్ ,మందా వజ్రయ్య ,మరియు,సీనియర్ పార్టీ నాయకులు రేపాల మోహనరావు,జిల్లా బీసీ సెల్ చైర్మన్ నల్లమోతుశ్రీనివాస్రావు,పాలేటి సతీష్,చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, బొర్రా రవి, శీలం రామకృష్ణ, అక్కల ప్రసాద్, దూరు రవి, దోసపాటి గిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోదకుల శాపనార్థాలు, బండ బూతులు దాటుకొని...

- అవమానాలు, ఎండా వానా ప్రతికూల పరిస్థితులు ఓర్పుతో నేర్పుతో తట్టుకుని
- వాహన చోదకుల హెల్మెట్ ధారణ లక్ష్యాన్ని చేరుకున్న నగర ట్రాఫిక్ పోలీసులు
- ఇదికదా అసలైన మార్పు అంటే... ఇలా ఉంటే ద్విచక్ర వాహనాల చోదకులకు ప్రాణహాని లేనట్టే......





**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇది కదా అసలైన మార్పు అంటే...ఇలా ఉంటే ద్విచక్ర వాహనాల చోదకులకు ప్రాణ హాని లేనట్టే అనుకొంటూ ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనాల చోదకుల్లో వచ్చిన (తాము తెచ్చిన) మార్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఓ పక్కన కోర్టువారు కోపాన్ని, మరోవైపు ద్విచక్ర వాహనాల చోదకుల కోపాన్ని తట్టుకుని చివరకు అందిమ విజయం నిస్వార్థపు లక్ష్యానిదే అన్నట్లుగా విజయవాడ నగర ట్రాఫిక్ పోలీసులు తమ లక్ష్యాన్ని చేరుకొన్నారనే చెప్పొచ్చు. సుమారు యేడాది పాటుగా హెల్మెట్ ధారణ ద్విచక్ర వాహనాల చోదకులకు అలవాటు చెయ్యాలనే లక్ష్యం, రోడ్డు ప్రమాద అకాల మరణాలు నియంత్రణ చేయాలనే పట్టుదలతో నిర్విరామంగా విధులు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు తామనుకొన్న లక్ష్యం దిశగా అడుగులు వేసేశారు. హెల్మెట్ లేకుంటే జరిమానా విధిస్తున్న సమయంలో పోలీసుల సహనానికి అగ్నిపరీక్షలే ఎదురైయ్యాయి. కొన్నిసార్లు వాహనాలు చోదకులు వద్ద డబ్బులు లేక ఒకవేళ డబ్బులు ఉన్నా ఆన్ లైన్ పేమెంట్ చేద్దామన్న సర్వర్లు మొరాయించడం, వాహనాల చోదకులు అసహనం, కొందరైతే ట్రాఫిక్ పోలీసులతో వాగ్వివాదానికి దిగడం జరిగింది. ""కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకి కోపం"" అనే చందంగా ట్రాఫిక్ పోలీసులు అటు అధికారులు, ఇటు వాహనాలు చోదకులు మధ్య నలిగిపోయిన సందర్భాలు చాలా వున్నాయి. ఇలాంటి ఇబ్బందులు దాటుకొని అందరూ హెల్మెట్ పెట్టే అలవాటు చేసుకోవడంతో ఇన్నాళు తాము పడిన కష్టాలు మర్చిపోతున్నామని ఈ మార్పులు కంటి తుడుపు చర్యల్లా కాకుండా బాధ్యతగా భావించాలని ద్విచక్ర వాహనాల చోదకులకు విజయవాడ నగర ట్రాఫిక్ విభాగం ఏ డి సీ పి ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధర్మవరపాడు తండా గిరిజన ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలని ఆందోళన




**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)** మండలం చిల్లకల్లు యంపిడిఓ కార్యాలయం ఆవరణలో తొలగించిన ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసారు. మండలంలో కొందరి అధికారుల స్వార్థం కోసం నాలుగు గ్రామాల లో గల ప్రాథమికోన్నత పాఠశాలల బదులను యంఇఓ మూసివేయించారని వారు ఆరోపించారు.ప్రధానంగా ధర్మవరప్పాడు తండా,వేదాద్రి, అగ్రహారం,రావిరాల గ్రామాలలో గత విద్యా సంవత్సరం (2024–2025) వరకు ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగియ్యని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేశారు.ఈ పాఠశాలను ఈ విద్యా సంవత్సరములో డౌన్ గ్రేడ్ చేసి, మోడల్ ప్రాదమిక పాఠశాలగా (1 నుండి 5 తరగతులు) మార్చి వేసారని వారు తెలియజేశారు.ఈ ప్రాంతాములో చాలా దళిత,వెనుకబడిన కులాలు,గిరిజన లంబాడి తండాలలో రోజు వారీ కూలిలుగా ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు.ఈ ప్రాంతంలోని పాఠశాలలోని 6,7,8 తరగతులను తొలగించడం వలన ప్రస్తుతం ఉన్న పరిస్థితుల రీత్యా పొరుగూరు స్కూళ్ళకు వెళ్ళుటకు రాకపోకలకు సరియైన సౌకర్యాలు లేవని ఆడపిల్లలను పొరుగు ప్రాంతంలోని స్కూల్ కు పంపించడం ద్వారా ఆడపిల్లల యొక్క తల్లితండ్రులు భయపడుచున్నందున స్కూల్ మాన్పించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఈ ప్రాంతంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతులకు కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని



**కనిగిరి జూన్ 19 వార్తా ప్రభ ప్రతినిధి**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దారపనేని రఘురామకృష్ణం రాజు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడలోని తన స్వగృహంలో అల్పాహార విందుకు హాజరు కావాలని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు తప్పకుండా వస్తానని తెలిపారని దారపనేని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల పని తీరుపై ఆలయ ప్రతిష్ఠ ముడిపడి ఉంది


**శ్రీదుర్గమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి శీనానాయక్**






**విజయవాడ పశ్చిమ జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై విధులు నిర్వహించే పారిశుధ్య సిబ్బందే కీలకమని దుర్గమ్మ వారి సన్నిధి లో పని చేసే పారిశుధ్య సిబ్బంది పని తీరుపై ఆలయ ప్రతిష్ట ఆధారపడి ఉందని, ఎవరికి అప్పగించిన పాయింట్ లో వారు చక్కగా పనిచేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ అన్నారు. గురువారం మధ్యాహ్నం దేవస్థానంలో పని చేసే మొత్తం పారిశుధ్య సిబ్బందితో తన ఛాంబర్లో సమావేశం అయ్యారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే భక్తులు హర్షిస్తారని, ఆలయప్రతిష్ట పెరుగుతుందని, ముఖ్య మంత్రి కార్యాలయం నుండి భక్తులకు వస్తున్న ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ లో కూడా ఆలయ శుభ్రత గురించే అడుగుతున్నందున అశ్రద్ధ వదిలి చాలా అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. చిన్న ఉద్యోగులు అయిన మీ కష్టం నాకు తెలుసనీ,ఏ ఇబ్బందులు ఉన్నా డైరెక్ట్ గా వచ్చి చెప్పొచ్చని, జీతాలు విషయం లో కాంటాక్టర్ ఏదైనా ఇబ్బంది పెడితే చెప్పమని కోరారు.దేవస్థానంలో పని చేసేమనమంతా ఒక కుటుంబం అని ఈవో శీనా నాయక్ భరోసా ఇచ్చారు.ప్రతి రోజు ఉదయం 5.30 లోపే గూగుల్ లొకేషన్, టైమ్ తో కూడిన సిబ్బంది వర్కింగ్ ఫోటో పంపాలని సూపర్ వైజర్స్ కు ఆదేశించారు.

## రెండొవ రోజూ కొనసాగిన నిరసన



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీల కొరకై జి ఓ నెంబరు 5 ను ప్రభుత్వం తీసుకువచ్చింది ఈ జీవోలో సొంత మండలంలో ఏ ఉద్యోగి కి పోస్టింగ్ ఇవ్వరాదు అనే నిబంధన ఉన్నది . అందువల్ల పట్టణ ప్రాంతంలో మరియు ఆ పట్టణ రెవెన్యూ మండల రూరల్ లో నివసించే వార్డు సచివాలయ ఉద్యోగి అర్బన్ లో ఎప్పటికీ ఉద్యోగం చేసే అవకాశం లేదు కాబట్టి ఎంతో ఆందోళన చెందారు.కాబట్టి జగ్గయ్యపేట మున్సిపాలిటీ సచివాలయ ఉద్యోగులందరూ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో రెండొవ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేసి వినతి పత్రాన్ని మున్సిపల్ కమీషనర్ కి ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసుకునే ఏ ఉద్యోగికి లేని ఇటువంటి నిబంధనలను చిరు ఉద్యోగులమైన మాపై రుద్దటం పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం మాదిరిగా ఉందని ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు , కాబట్టి ప్రభుత్వం జీవో నెంబర్ 5 ను సవరించి పట్టణాల్లో సొంత వార్డు కాకుండా, సచివాలయం టు సచివాలయం ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ 14 వార్డు సచివాలయంల ఉద్యోగులందరూ పాల్గొన్నారు

## పైపులైను లీకేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)** పట్టణానికి నీటి సరఫరా అవుతున్న ప్రధాన పైపు లైన్ లో బంగారు కొట్ల సెంటర్లో లీకేజీ ఏర్పడి బుధవారం నుంచి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ సమస్యను వెంటనే గుర్తించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంబంధిత ప్రాంతాన్ని నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకూడదనే దృష్టితో తక్షణమే రిపేర్లు చేపట్టాలని అధికారులకు ఇప్పటికే ఆదేశించామని అన్నారు. సమస్య తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినందున ప్రజలకు ఇబ్బంది కలిగినందుకు త్వరితగతిన పైప్ లైన్ మరమ్మతులు పూర్తి చేసి నేటినుంచి నీటి సరఫరా ప్రారంభమవుతుంది." అని తెలిపారు.అధికారులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, మల్లెల కొండయ్య, గెల్లా వైకుంఠేశ్వర రావు మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్, వినయ్, శ్యామ్



: కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ) ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులం దూలం నాగేశ్వరరావు , మరియు దూలం వినయ్, దూలం శ్యామ్ మర్యాదపూర్వకంగా కలిసి ఏలూరు జిల్లా లో మరియు కైకలూరు నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను వివరించారు.

# ఉప్పాడలో చేనేత రంగం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## కేంద్రమంత్రి కి లేఖ రాసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ, జూలై 19: (వార్తా ప్రభ)పిఠాపురం నియోజకవర్గం, ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల జీవనోపాధిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు, హ్యాండ్ లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్ కు విడివిడిగా లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను మంజూరు చేసి దీని ద్వారా రూ. 15 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఈ పథకం అమలై నిధులు మంజూరు అయితే ఉప్పాడ గ్రామంలో సుమారు 671 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరడంతో పాటు,చేనేత కార్మికులు తమ ఉత్పత్తుల మార్కెటింగ్ పరిధి పెంపొందించుకోవడం, కాలానుగుణంగా తమ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికరించుకునేందుకు అవకాశం కలుగుతుందని తద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో విప్లవాత్మకంగా మార్పులు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులు 12 కోట్లను త్వరితగతిన ఆమోదించి, తొలి వాయిదా గా 3.5 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు మంజూరు కోసం త్వరలోనే ఢిల్లీలో కేంద్రమంత్రి, సంబంధిత అధికారులు స్వయంగా కలిసి ఒత్తిడి తెస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# నడకుదురులో నేడు - రేపు రీసర్వే గ్రామసభ

**చల్లపల్లి: అవనిగడ్డ: జూన్ 19(వార్తాప్రభ ప్రతినిధి)** చల్లపల్లి మండలం నడకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్ర, శనివారాలు రెండు రోజుల పాటు రీసర్వే గ్రామసభ జరగనుంది.నడకుదురు , రాముడు పాలెం, నాదెళ్ళ వారి పాలెం గ్రామాలకు చెందిన రైతులు గ్రామ సభలో పాల్గొని రీసర్వే ఫారం 46 ,9(2) తీసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే ఫారం 10(1) అప్పీలు చేసుకోవాలని అధికారులు సూచించారు.పై గ్రామాల రైతులందరూ రీసర్వే గ్రామసభ లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

# లండన్ పర్యటనకు వెళ్లిన కేటీఆర్

**హైదరాబాద్: జూన్ 19(వార్తాప్రభ ప్రతినిధి)**భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లండన్ పర్యటనకు వెళ్లారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ నెల 24న కేటీఆర్ తిరిగి హైదరాబాద్ రానున్నారు.'కాంగ్రెస్, భాజపా జాతి రత్నాలు.. వారి ఆణిముత్యాలు' అంటూ కేటీఆర్ 'ఎక్స్'లో ఓ వీడియోను షేర్ చేశారు. భారాస నేత క్రిశాంక్ పోస్ట్ చేసిన వీడియోను ఆయన రీపోస్ట్ చేశారు.

# పోతులూరి చెరువుకుంట ఆక్రమణ

## అధికారులకు రైతుల ఫిర్యాదు



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19(వార్తాప్రభ ప్రతినిధి) సుజాతనగర్, మండల పరిధిలోని గరీపేట సమీపంలోనే పోతులూరి చెరువుకుంటను అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు ఆక్రమంగా ఆక్రమించాడని గరీపెడ గ్రామానికి చెందిన రైతులు గురువారం ఇరిగేషన్, పోలీసులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు పోతులూరి చెరువుకుంట సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది ఆయకట్టు విస్తీర్ణం 22 మంది రైతులకు చెందిన 50 ఎకరాలు ఉంటుంది. స్పందించిన ఇరిగేషన్ అధికారులు సైతం శ్రీయత్ నగర్ పోలీసులకు తాసిల్దార్ కు చెరువు ఆక్రమణ అడ్డుకోవాలని ఫిర్యాదు చేశారు రైతులు ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు మేరకు తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్ స్పందించి రెవిన్యూ అధికారులను చెరువుని పరిశీలించేందుకు పంపించారు చెరువులో జెసిబిలను నిలిపివేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువు వైపు కన్నెత్తి చూడని కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధికారులకు రావడంతో చెరువు ఆక్రమణకు ఉపక్రమించాడని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు చెరువు నుంచి వచ్చే నీరు నీటి ద్వారా ఆయకట్టు రైతులు పంటలు సాగు చేస్తారని చెరువు ఆక్రమణ అడ్డుకోవాలని రైతులు పేర్కొన్నారు ప్రభుత్వం స్పందించి చెరువు ఆక్రమణని నిలిచేయాలని రైతులకు తగు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారుఈ విషయంపై తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్ ను వివరణ కోరగా చెరువుని సర్వే చేస్తామని చిరున ఆక్రమించినట్లు రుజువైతే తగు చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు



# రైతులకు బాసటగా రైతు భరోసా...

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54,195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డి బి టి) ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# రెవిన్యూ డివిజన్ అధికారి కె. బాలకృష్ణ కి వినతిపత్రం అందజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)** గండ్రాయి గ్రామ, బూచవరం పరిధిలో ఉన్న నిషేదిత భూముల జాబితా నుండి తొలగించాలి అని అర్జీని రెవిన్యూ డివిజన్ అధికారి కె. బాలకృష్ణ కి వినతిపత్రం అందజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామం పరిధిలో బూచవరం లో నిషేదిత భూముల జాబితా నుండి తప్పించి గ్రామానికి చెందిన షెడ్యూల్ కులస్థులము (ఎస్.సి.) వారికి 2004 జులై మాసములో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా "భూమి కొనుగోలు పథకము" నందు బూచవరంలో సర్వే నెం.5,7, 148/4 లో య.100.00 భూమిని 200 మందికి గాను ఒక్కొక్కరికి 0.50 సెంట్లు చొప్పున పొంది ఉన్నారని, ఆ భూమిని పొందిన నాటి నుండి శిస్తు కడుతూ ఆ భూమిని నేటి వరకు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు, ఆ భూమిని పొందిన నాటి నుండి 1బి మరియు ఇ.సి.లు పొందుచూ వారి వ్యక్తిగత అవసరములు లేక పంట పెట్టుబడులు నిమిత్తం క్రాప్ లోనులు కూడా పొందియున్నారని.కానీ 2023 వ సంవత్సరములో జరిగిన భూముల రీ సర్వే లో బూచవరం నందు వారికి ఇచ్చిన, వారి సాగుచేస్తూ బ్రతుకుతున్న ఆ భూమిని "నిషేదిత భూముల" జాబిత (22ఎ) లో చేర్చటం జరిగినదని. దాని వలన వారు చాలా నష్టపోతున్నారని. మరియు ఆ భూమికి సంబందించిన 1బి మరియు ఇసి లను పొందలేక పోతున్నారని. నిరుపేదలైన రైతులకు తీవ్రంగా నష్టపోవటమే కాక ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వబోతున్న "అన్నదాత సుఖీభవ" పథకమునకు వారు అనర్హులముగా ఉండి ఉన్నారన్నారు. అలా ఎందుకు జరిగింది అని ఆరాతీయగా ఆ భూములు ప్రభుత్వ భూములుగా ఆన్లైన్ నందు నిషేధ జాబితా లో చూపిస్తున్నది. గడిచిన కాలము నుండి నేటి వరకు ఆ భూములను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న వారికి తిరిగి ఆ భూములను ఇప్పించి వాటిని నిషేదిత భూముల జాబితా నుండి తప్పించి పేద రైతులకు న్యాయం చేస్తారని అలాగే "అన్నదాత సుఖీభవ" పథకమునకు అర్హులుగా గుర్తిస్తారని మీకు విన్నవిస్తూ, పైన తెలిపిన విషయాన్ని విచారించి వారికి న్యాయం చేయవలసినదిగా కోరడం జరిగిందని తెలిపారు.వారితో పాటు రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు గాదెల బాబు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసరి లోకేష్,, మండల ఉపాధ్యక్షులు బండి రాజు, కిలారి హనుమయ్య, మాజీ ఎంపీటీసీ దేవినేని నాగేశ్వరరావు, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ రెవిన్యూ అధికారి గారికి అర్జీ అందజేశారు.

# బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



: కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేర కైకలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రతిపక్ష నాయకుడు యువ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు నోబుల్ నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ మాట్లాడుతూ దేశానికి దిశ దశ మార్చిన ఘనత ఇందిరా గాంధీ కుటుంబం అని రాజీవ్ గాంధీ కృషి వల్ల సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం అగ్ర భాగాన నిలిచిందని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ప్రస్తుత పరిస్థితులకు సరైన నాయకత్వం అందించగల సమర్థుడైన నాయకుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో దేశానికి ప్రధాని రాహుల్ గాంధీ అయితేనే అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని, షర్మిల నాయకత్వంలో అందరం కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు కోయలగడ్డ పుల్లయ్య, మండవల్లి పార్టీ అధ్యక్షులు బుర్ర కృష్ణ, కోణాల జయరాజు, అరిగెల వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దిరాల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని వినతి పత్రం



జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)మండలంలోని తక్కెళ్ళపాడు, అగ్రహారం, అన్నవరం, ధర్మవరప్పాడు తండా, వేదాద్రి, రావిరాల గ్రామాలలో గత 30 సంవత్సరాలుగా ఈ గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాలలగా ఉన్న పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా ప్రతిపాదించడం వలన స్థానిక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకుగాను గురువారం వివిధ గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారిని కలిసి ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఎడ్యుకేషన్ కమిషనర్(రాష్ట్ర అధికారులు) దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ధర్మవరపుపాడు తండా గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ హుస్సేన్ మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పీఎం సూర్యఘర్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎన్టీఆర్ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు



**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రతిఒక్కరూ పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఆపరేషన్ విభాగం ఎన్టీఆర్ జిల్లా సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ తోట శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ రూరల్ డివిజన్ సిబ్బందితో పీఎం సూర్యఘర్ పై స్థానిక ఎంవీఆర్ కల్యాణ మండపంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 కేడబ్ల్యూకి సబ్సిడీ రూ.30 వేలు, 2 కేడబ్ల్యూకి సబ్సిడీ రూ.30 వేలు, 3 కేడబ్ల్యూకి రూ.78 వేలు అదనంగా బీసీ వినియోగదారులకు రూ.20 వేలు కేంద్ర పథకం కింద సబ్సిడీ ఇస్తున్నారని చెప్పారు. ప్రతి విద్యుత్ వినియోగదారుడు సోలార్ కింద అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు ఆదా అవటమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చుని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ రూరల్ డివిజన్ ఈఈ ఎం.వసంతరావు, ఇబ్రహీంపట్నం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట డీఈఈలు జి.గురు కిషోర్, ఐ.సుధాకర్, కె.స్టాలిన్, జె.శ్రీనివాసరావు, డివిజన్ ఏఈలు, జేఈలు, ఈఆర్వో సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, సోలార్ ప్యానల్స్ వెండర్స్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వారికి సన్మానం



**జగ్గయ్యపేట జూన్ 19 (వార్తప్రభ)**సబ్ ట్రెజరీ కార్యాలయం లో దాదాపు పది సంవత్సరాల నుంచి జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటువంటి జి రాము బదిలీపై విజయవాడ వెళ్లడం జరిగింది. ఘనంగా సత్కరించిన ట్రెజరీ సిబ్బంది మరియు డిడిఓలు. జూనియర్ అకౌంటెంట్ గా బదిలీపై విజయవాడ నుంచి వచ్చిన శృతి ని ట్రెజరీ సిబ్బంది మరియు డిడిఓలు ఆహ్వానించడం జరిగినది.

## ఎమ్మెల్యే మాతృమూర్తి కామినేని రాజేశ్వరమ్మ మహిళా సాధికార భవనం కు గుర్రం ఆదినారాయణ మెమొరబుల్ పార్కు ఏర్పాటుకు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)**ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరులోని ఎన్జీవోస్ కాలనీలో ఎమ్మెల్యే కామినేని మాతృమూర్తి క్రీ.శే. శ్రీమతి కామినేని రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థంగా కామినేని రాజేశ్వరమ్మ మహిళా సాధికార భవనం ఏర్పాటుకు మరియు గుర్రం శ్యాము తండ్రి గుర్రం ఆదినారాయణ జ్ఞాపకార్థంగా గుర్రం ఆదినారాయణ మెమొరిబుల్ పార్కు ఏర్పాటుకు, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు దుర్గమ్మ స్థలం గుర్తింపు.. మోక్షం



**విజయవాడ పశ్చిమ జూన్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నో ఏళ్ళు గా ఆక్రమణలు చెరలో ఉన్న బెజవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని అధికారులు గుర్తించి ఆక్రమణలు చెరనుండి కాపాడారు.విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారికి దేవస్థానానికి అర్జునవీధి నుండి రథం సెంటర్ వెళ్ళేదారిలో ఉన్న దేవస్థానం స్థలంలో సేవా కేంద్రం ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన దేవస్థానం స్వంత స్థలం ఆక్రమణకు గురి కావడం పై ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ జిల్లా కలెక్టర్ వారికి,నగర పోలీస్ కమిషనర్ వారికి, మున్సిపల్ కమిషనర్ వార్లకు ఈ నెల 12 న లేఖవ్రాసారు.లేఖ కు స్పందన గా గురువారం మధ్యాహ్నం పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ బి పాషా, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సర్వేయర్, రెవిన్యూ వీ ఆర్ ఓ వార్లు ఈవో శీనా నాయక్ ను కలిసి స్థలాన్ని గుర్తించారు.సుధాకర్ హెూటల్ వారి వద్ద 1,82,13,902/- రూపాయలు అమ్మ వారి సొమ్ము వెచ్చించి దేవస్థానం ఈ స్థలం కొనుగోలు చేయగా, భక్తులకు ఇబ్బంది కలిగించేలా వ్యాపారాలు చేస్తూ కొంత మంది దేవస్థానం స్థలం ఆక్రమించుకున్నారని ఈవో వివరించి, స్థలం రికార్డ్ చూపించారు.ఈవో ఆదేశాల ప్రకారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు ఆధ్వర్యంలో సిబ్బంది, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఆక్రమిత స్థలం పరిశీలన చేశారు.రెండు రోజుల్లోగా సరిహద్దులు నిర్ణయించి, అమ్మవారి స్థలంలో ఆక్రమణలు తొలగిస్తామని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని.



**కైకలూరు జూన్ 19 (వార్తా ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరులోని కరకట్ట వైస్సార్ కాలనీలో విలేకరుల ఇళ్ల నుంచి నరేగా నిధులు ద్వారా మంజూరైనా నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**జూబ్లీహిల్స్ జూన్ 19 (వార్తా ప్రభ)**రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను రహమత్ నగర్ డివిజన్ లో కార్పొరేటర్‌సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీరామ్ నగర్ లో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.అనంతరం సి ఎన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యాన్ని రాజకీయ సాంస్కృతిక విలువలను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించిన యువనాయకుడు భావి భారత ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.

## 20న లక్ష్మీ బసవేశ్వరరావు ఆనందాల జోన్ సోషల్




గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) : ఈనెల 20వ తేది శుక్రవారం ఉదయం 10 గం॥లకు వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపం (ఎసి)లో లక్ష్మీబసవేశ్వరరావు ఆనందాల జోన్ సోషల్ నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సభ్యాధ్యక్షురాలు చీదెళ్ళ లక్ష్మీ, చీదెళ్ళ లక్ష్మీ బసవేశ్వరరావులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ 2025 ఇ రామకృష్ణ హాజరవుతారన్నారు. విశిష్ట అతిధిగా టి.రజనికుమారి, గౌరవ అతిధిగా అన్నం సాయి సునీతలు పాల్గొంటారన్నారు. ఆత్మీయ అతిధులుగా వాసవీ క్లబ్ ఉన్నత శ్రేణి నేతలు ఆలపాటి సత్యనారాయణ, ఘంటసాల భరతుడు, సముద్రాల సూర్యప్రకాశరావు, మాజేటి హరిప్రసాద్, చిట్టూరి శ్రీనివాసరావు, శేగు బబిత, బిహెచ్ఎన్ఎ ఎన్ రమణబాబు (సాయిబాబు), కందుల సురేష్ కుమార్, వాసవీ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ గాదే మోహన్ బాబు, నూకల లక్ష్మీ శివజ్యోతి, జిల్లా సుధారాణి, కటకం శ్రీమహాలక్ష్మీ, రవ్వా గిరిజాదేవి, వ్యవస్థాపక అధ్యక్షురాలు మాటూరి పద్మలతలు పాల్గొంటారన్నారు. అతిధులుగా పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణ మందిరం అధ్యక్షులు పోకూరి మోహనరావు, కళ్యాణ మందిరం గౌరవాధ్యక్షులు బొగ్గరపు తిరపత య్యలు హాజరవుతారన్నారు. పోస్టు క్లబ్ వాసవీ క్లబ్ వనితా విదర్భపురి, వాసవీ క్లబ్ గుడివాడలు వ్యవహరిస్తున్నాయి.

## గుడివాడ -ఎన్జీవో భవన్‌లో ఉద్యోగులచే రక్తదాన శిబిరం..



గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) :జిల్లా కలెక్టర్ గారి సూచనలమేరకు గుడివాడ ఎన్జీవో హెూమ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా గుడివాడ మండలం తహసిల్దార్ కిరణ్‌కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ అధికారులు సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు సహకరించిన అధికారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున సెక్రటరీ శంకర్ నాథ్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతయ్య, డిస్టిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ గుడివాడ సబ్ బ్రాంచ్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గంటా చంద్రశేఖర్, మాచర్ల రామకృష్ణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ సీనియర్ సభ్యులు వెంకటేశ్వరరావు కన్నుమూత



గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) : రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు గురువారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అస్వస్థులుగా ఉన్నారు. రోటరీ క్లబ్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. వెంకటేశ్వరరావు మరణం పట్ల రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ ట్రస్ట్ ఛైర్మన్ బాబూ శ్రీకర్, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు టివిన్ రాజశేఖర్, గుళ్ళపల్లి కిరణ్ బాబు, పూర్వాధ్యక్షులు ఎం. రమణమూర్తి, కొల్లి రమణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వి. రామకృష్ణ, రోటరీ నేతలు ఎ.మహదేవ్ దేశాయి, ఎ.వి. సుబ్బారావు, జె. ఉమామహేశ్వరరావు, పర్వతనేని చంద్రశేఖరరావు, బలుసు శంకరరావు, గండు నరేష్, రామశాస్త్రి, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, అట్లూరి రామశాస్త్రి, వై.నాగేశ్వరరావు, పొన్నూరు రామకృష్ణ తదితరులు సంతాపం తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





కాకినాడ రూరల్,జూన్ 19 (వార్తాప్రభ) : యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం కాకినాడ రూరల్ సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని,అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక ,మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు.అనంరం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని,తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాడ పిడి ఏ.చైత్ర వర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. ఈ రోజు యోగ జరగడానికి సహకరించిన అధికారులకు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రియంవద రూరల్ ఎంపీడీవో , ఆయుష్ శాఖ అధికారులు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గంటున్నారు.

## కష్టకాలంలో టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం.. ఎమ్మెల్యే రాము

- మరణించిన కార్యకర్త కుటుంబ సభ్యుల ఖాతాలో ఐదు లక్షల భీమా నగదు..
- ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ధన్యవాదాలు తెలిపిన... కుటుంబ సభ్యులు

గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) : దేశంలోనే మరే రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశానికి మాత్రమే కార్యకర్తల సంక్షేమనిధి ఉందని ఎమ్మెల్యేవెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదంల మరణించిన నందివాడ మండలం అరిపిరాల గ్రామానికి చెందిన కొసనం నరసింహా రావు కుటుంబ సభ్యులు గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును గురువారం కలిశారు. ఏప్రిల్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నరసింహారావు కుటుంబ సభ్యుల ఖాతాలో టిడిపి సంక్షేమ నిధి నుండి ఐదు లక్షల ఇన్సూరెన్స్ నగదు జమ అయ్యింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రామును కలిసిన కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞత పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారని తెలిపారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం' అని పేర్కొన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, నేతలు,




నాయకులు అండగా ఉంటారన్నారు. కష్టకాలంలో మా కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రాముకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు కుటుంబ సభ్యుడు అఖిల్ శేష్ కుమార్, అరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చింత కమలయ్య, పార్టీ నాయకులు అందుగుల యేసు పాదం, మద్దాల రాజేష్, రామకూరి సాల్మన్ రాజు, జనసేన నాయకులు గుల్లపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలే ఆరోగ్యాంధ్రకు సోపానాలు..



గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధానంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి యోగాసనాలతో రాష్ట్రం ఆరోగ్యంగా మారుతుందని ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని తెలియపరచి యోగాసనాలు వేసిన స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కలెక్టర్ డీకే బాలాజీ, సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆయుష్ అధికారులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ టిఎస్ఎస్ బాలాజీ సెక్రటరీ శంకర్ నాథ్ తదితరులు కార్యక్రమంలో విద్యార్థులు అధికారులు గ్రామ ప్రజానీకం పాల్గొనగా యార్లగడ్డ విద్యార్థులు వేసిన నృత్యాసనాలు అందరినీ అలరించాయి.

**టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారీ ఆధ్వర్యంలో.. :**



తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గురువారం మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం కృష్ణ జిల్లా గుడివాడ విశిష్ట ధర్మాచార్య కావూరి శ్రీధర్, కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న సి వి కె ప్రసాద్ ల పర్యవేక్షణలో, పాఠశాలలో యోగా గురువులు కొడాలి సోమ సుందర్ రావు విద్యార్థులకు వివిధ భంగిమల్లో యోగాసనాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాలల ప్రెసిడెంట్ శ్రీమతి వల్లూరుపల్లి లక్ష్మీ మరియు డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యం లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మావతి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్.ఓ.బి అనుబంధ రహదారుల పనులు ప్రారంభం : ఎమ్మెల్యే రాము

- ఎన్.హెచ్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రివ్యూ సమావేశం..
- సాంకేతిక కారణాలతోనే రోడ్ల పనులు ఆలస్యం.. అధికారులు చొరవ తీసుకొని ముందుకు సాగాలి..

గుడివాడ,జూన్ 19 (వార్తాప్రభ) : గుడివాడ పట్టణ పరిధిలోని ఎన్.హెచ్ రహదారుల అభివృద్ధి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయని.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్.ఓ.బి అనుబంధ రహదారుల పనుల ప్రారంభంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులతో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆర్.ఓ.బి. అనుబంధ రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గుడివాడ పట్టణంలోని రహదారుల అభివృద్ధి పనుల ఆలస్యంపై అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. రోడ్ల నిర్మాణ పనులకు సాంకేతిక సమస్యలు ఉన్నాయని తెలపడంతో.. జాతీయ రహదారుల రీజినల్ ఆర్వో మోర్తు ఆర్వో రాకేష్ కుమార్, ఎంపీ వల్లభనేని బాలసౌరిలతో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. అధికారులు చొరవ తీసుకొని రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని.. సమస్యల పరిష్కారానికి నా సంపూర్ణ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. బస్టాండ్ వద్దనుండి ఆర్ఓబి ప్రణులు ప్రారంభం కావడానికి ముందే.. వాటర్ పైప్ లైన్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.



పట్టణంలోని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా రోడ్ల అభివృద్ధి పనులు పట్టా లెక్కించేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ రివ్యూ సమావేశంలో ఎన్.హెచ్ డి.ఈ. సత్యనారాయణ, ఏ.ఈ. శరత్, మున్సిపల్ ఎఎస్ఎన్ ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, మున్సిపల్ ఏ.ఈ.లు శ్రావణ్ కుమార్, రాజేష్, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు దివాకర్, నిరంజన్, వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర లో భాగంగా 21న కె వి.ఆర్. స్కూల్ లో యోగా కార్యక్రమం

- మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.శ్రీను.




పెనుగంచిప్రోలు,జూన్ 19 (వార్తాప్రభ) : యోగాంధ్ర లో భాగంగా ది 21/06/2025 వ తేది శనివారం 11 వ అంతర్జాతీయ యోగాదినోత్సవం విశాఖపట్నం లో భారత ప్రధాని నరేంద్రమోడీ మరియు ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమం జరుగును కావున అందులో భాగంగా అన్ని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపబడును కావున అందరూ గౌరవ సర్పంచ్ లకు మరియు గౌరవ ఎంపీటీసీ సభ్యులకు మరియు ఇతర గౌరవ ప్రజాప్రతినిధులకు,మండల స్థాయి అధికారులకు పెనుగంచిప్రోలు కేవీఆ ర్ బాలుర స్కూల్ లో శనివారం ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం మొదలు పెట్టబడును అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి. శ్రీను తెలిపారు,కావున యోగ కార్యక్రమానికి తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడమైనది, అలాగే అందరూ పంచాయితీ కార్యదర్సులు సదరు అంతర్జాతీయ యోగా దినోత్సవము గురించి మీ గ్రామా లలో గౌరవ ఎంపీటీసీ లకు గౌరవ సర్పంచ్ లకు ఇతర ప్రజాప్రతినిధిలకు తెలియజేసి పెనుగంచిప్రోలు కేవీఆ ర్ బాలుర స్కూల్ కు పంపించగలరని తెలియజేయడమైనది,

## సమిష్టి కృషి అవసరం ఎంపీడీవో చిన్న రాట్నాలు



విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రం లో 21వ తేదీన వికాస్ టెక్నో స్కూల్ నందు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జరుగు యోగానంద కార్యక్రమాన్ని విజయవంతం చేసే ందుకు సమిష్టి కృషి అవసరమని ఎంపీడీవో చిన్న రత్నాలు తెలియజేశారు. విస్సన్నపేట మండల ప్రజాపరిషత్ ప్రాంగణంలో మండల గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పది సంవత్సరాలు దాటిన విద్యార్థిని విద్యార్థులు తో పాటు అన్ని శాఖల సిబ్బంది విశేషంగా తరలి వచ్చేందుకు అందరూ సహకరించాలని ఆయన సమావేశంలో తెలిపారు. సచివాలయాలు జిల్లా పరిషత్ హై స్కూల్ తదితర కూడళ్ళలో ఏర్పాటు చేసిన వాహనాలలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మండల కేంద్రానికి తీసుకురావాలన్నారు . యోగ వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, ఈ ఓ పి ఆర్ డి గోపాలకృష్ణ, గ్రామ కార్యదర్శులు విస్సన్నపేట హైస్కూల్ హెచ్ఎం రంగా శోభారాణి, నరసాపురం హెచ్ఎం శోభా లత, పుట్రేల హెచ్ఎం ప్రభాకర రెడ్డి మండలంలోని అగ్రికల్చర్ హార్టికల్చర్ ఐకెపి మెడికల్ ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల సిబ్బంది సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణిపై మరో కేసు.. 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

నెల్లూరు,జూన్ 19 (వార్తాప్రభ) : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మరో కేసులో నెల్లూరు రైల్వే కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కృష్ణపట్నం పోర్టు సమీపంలో అనధికార టోల్‌గేట్ ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడిన ఘటనపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్లో ఇటీవల కాకాణిపై కేసు నమోదైంది. పీటీ వారెంట్‌పై ఇవాళ కోర్టులో హాజరుపర్చగా.. వచ్చే నెల 3 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఇప్పటికే మూడు కేసుల్లో కాకాణి రిమాండ్ ఖైదీగా నెల్లూరు కేంద్రకారాగారంలో ఉన్నారు.

## యోగా తో ఆరోగ్యము పెంపొందించుకోవాలి - యం.ఈ. ఓ. రవీంద్ర



పెనుగంచిప్రోలు,జూన్ 19 (వార్తాప్రభ) : యోగాతో మానసిక శారీరక ఆరోగ్యాలు పెంపొందించుకోవాలని పెనుగంచిప్రోలు మండల యంఈ ఓ రవీంద్ర అన్నారు. గురువారం సాయంత్రం పెనుగంచి ప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వందలాది విద్యార్థులతో యోగా సాధన చేయించారు. ప్రధానోపాధ్యాయురా లు కే.జలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శనివారం నాడు విశాఖపట్నంలో ప్రధానమంత్రి అతిథిగా జరగబోయే సామూహిక యోగా సందర్భంగా అందరూ వివిధ ప్రదేశాల్లో యోగాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని రవీంద్ర అన్నారు. నిరంతరం యోగా సాధన వలన విద్యార్థులలో తెలివితేటలు సృజనాత్మక శక్తి పెరుగుతుందని ఆయన వివరించారు. డాక్టర్ దుర్గామల్లేశ్వరరావు, యోగ బోధకులు కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు నాగార్జున కాలేజీ విద్యార్థిని సువర్ణ ఎంపిక



తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) : జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు నాగార్జున కాలేజీ విద్యార్థిని వి.సువర్ణ ఎంపిక అయింది ఈనెల 22 నుంచి 29 వరకు కర్ణాటక రాష్ట్రం దవనగిరిలో జరుగుతున్న జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపిక అవ్వడం పట్ల కాలేజీ ప్రిన్సిపాల్ కె.శేషగిరి మరియు కాలేజీ సిబ్బంది సువర్ణ ను ప్రత్యేకంగా అభినందించారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సంపాదించి ఈ అర్హత పొందిందని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తెలియజేశారు ..

## పలు కార్యక్రమాలను పరిశీలించిన దేవాదాయ శాఖ నోడల్ ఆఫీసర్ డి భ్రమరాంబ



పెనుగంచిప్రోలు, జూన్ 19 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నకు దేవదాయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయం జాయింట్ కమీషనర్ ఎస్టేట్స్ డి.భ్రమరాంబ (నోడల్ ఆఫీసర్ )వివిధ దేవాలయాల తనిఖీలో భాగముగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నకు గురువారం విచ్చేసిన్నారు,సదరు కార్యక్రమంలో భాగంగా ప్రసాదాల నాణ్యత ,పచారీ సరుకుల నాణ్యత, సి సి కెమెరాలు పనితీరు ,శానిటేషన్ మరియు అన్నదానం విభాగములు పరిశీలించారు, అనంతరం అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేయట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బిహెచ్.వి.యస్.యన్.కిషోర్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు బెజవాడ.శ్రీనివాసరావు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నీ కలసిన ఎస్ సి సెల్ నేత కన్నమాల



పెనుగంచిప్రోలు,జూన్ 19 (వార్తాప్రభ) : తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్న మాల శామ్యూల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనం తరం జగ్గయ్యపేట నియోజకవర్గం పార్టీ స్థితిగతులు మరియు ఎస్సీ నాయకుల పై జరుగుతున్న వివక్షతను గురించి వివరించడం జరిగింది. 2029లో జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే వరకు నా వంతుగా రాష్ట్రంలో కానీ జగ్గయ్యపేట నియోజకవర్గంలో కానీ అహర్నిశలు అలుపెరగని శ్రామికుడులాగా జగనన్న సేవకుడిల పని చేస్తానని కన్నమాల. శామ్యూల్ ప్రియతమ నాయకులకు మాట ఇవ్వడం జరిగింది....

## రెయిన్బో చిల్డ్రన్ క్లబ్ లో కౌశిక్ పుట్టినరోజు వేడుకలు



కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) : కౌశిక్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ రెయిన్ బో చిల్డ్రన్ హెూమ్ లో చిన్నారుల మధ్య సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ అల్లె వనం శ్రీనివాస్ చేతుల మీదుగా.. పూల మాలతో సత్కరించి ,కేక్ కటింగ్ చేసారు.అనంతరం చిన్నారులకు స్నాక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ అల్లె వనము శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ కిరణ్ కుమార్, లక్ష్మీ నాగేంద్ర , నాగేంద్ర కల్యాణ్, శ్రీనివాస్ పండు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 19 (వార్తాప్రభ)** : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా మంగళవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరిలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



**మల్కాజ్ గిరి :జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు గురువారం మల్కాజ్ గిరి లో బి- బ్లాకు అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనందబాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అరుణ్ కుమార్ జైన్ కు ఘన సత్కారం



**మల్కాజిగిరి : జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఈ నెలాఖరుకు పదవి విరమణ పురస్కరించుకుని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అన్ని బ్రాంచ్ కార్యాలయాలు వీడ్కోలు పార్టీ జరిగింది. సెంట్రల్ ఆఫీస్ హాల్ లో డాక్టర్, శంకర్ రావు జనరల్ సెక్రటరీ, పి. శ్రీనివాస్, ప్రెసిడెంట్, డివిజనల్ సెక్రటరీ కె. కృష్ణ, డివిజనల్ ప్రెసిడెంట్ జి. వరప్రసాద్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ బ్రాంచ్ సెక్రటరీ శంషుల్ హాక్, చైర్మన్ ఎ. శ్రీనివాస్, ట్రెజరర్ జి. రమేష్, బ్రాంచ్ ఆఫీస్ కార్యాకర్తలు పాల్గొని జనరల్ మేనేజర్ ను ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

**: ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**

**వలస ఆదివాసీగూడెంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి. మండలంలోని పెనగడప పంచాయతీ పాలవాగు ఛత్తీస్ ఘడ్ వలస ఆదివాసీ గూడెంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీలకు బియ్యయం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, దోమతెరలు, పిల్లలకు బిస్కెట్లు పంపిణి చేశారు. పెనగడప పి. హెచ్.సి సిబ్బంది సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం పేరిట మతం పేరిట చిచ్చు పెడుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని అపహస్యం పాలు చేస్తు, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని చీకటి కార్తీక్ విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టి దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని, రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడుకుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాహుల్ గాంధీ లాంటి నిస్వార్థపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు. మతిన్, రామ్మూర్తి, పవన్, ప్రణయ్, చుంచుపల్లి, సుజాతనగర్ మండల యూత్ అధ్యక్షులు అంతడపుల శివ కుమార్, వాంకుడోత్ శివ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, కాశబోయిన గాయత్రి, చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి మండల ఉపాధ్యక్షులు మాలోత్ శివ, గడ్డిగుట్ట నరేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు జీడీ సందీప్, మహేష్, మౌనిష్, లెనిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి దేశ ప్రగతికి సోపానాలు!!

**● సాహసోపేతమైన నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం ● పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ● మొక్కలు నాటుదాం... హరితభారత్ నిర్మిద్దాం ● బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి దేశ ప్రగతికి సోపానాలు అని బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని అడ్డగుంట ప్రాంతంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ భారత్ అమృత్ కాల్ కార్యక్రమంలో భాగంగా హరిత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, సుపరిపాలన వారోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం దేశమంతా చేపడుతుండడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు



ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి అని తద్వారా హరిత భారత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర్, రమేష్, పిడుగు కృష్ణ, రాకేష్, పవన్, వంశీ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత!!

**● మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చర్యలు ● రోడ్లపై చెత్త కనిపిస్తే కఠిన చర్యలు ● పజల సౌకర్యంమేర అధునాతన యంత్రాలు ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో 30 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన జెసిబి మినీ ఎక్స్కవేటర్ యంత్రాన్ని అదరపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... వర్షాకాలం దృష్ట్యా మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. రోడ్లపై చెత్త కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యంమేర అధునాతన యంత్రాలు కొనుగోలు చేసి ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపర్ఇంటెండెంట్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ)**:రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో కేక్ కట్ చేసి జిహెచ్ఎంసీ కార్మికులకు పండ్లు పంపిణీ చేసి చందానగర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని,భారతదేశపు కీర్తిని నలుమూలల చాటి చెప్పిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ మనవాడిగా,వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశాన్ని ఐటి రంగంలో ఎంతో అభివృద్ధి చేసిన నేత రాజీవ్ గాంధీ బిడ్డగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం దేశానికి చేసిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులే కాదు నేటి తరం నాయకులకు కూడా స్ఫూర్తిదాయకం అని తెలిపారు. తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా రేవంతన్న నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,కార్డినేటర్ రఘునందహన్ రెడ్డి,మరబోయిన అనిల్ కుమార్ యాదవ్,రఘుపతి రెడ్డి,వీరేందర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు అలీ,మరెలా శ్రీనివాస్,బాష్పక యాదగిరి,విద్య కల్పన ఏకాంత్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి,డివిజన్ అధ్యక్షులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,డిసిసి నాయకులు,సేవాదళ్ నాయకులు మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోండి.

***నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జల మండలి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం***



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ)**:జలమండలి విభాగంలో మాదాపూర్ డివిజన్ జీఎం కృష్ణ,హఫీజ్ పేట్ డివిజన్ జీఎం శ్రీనివాస్ రెడ్డి,కూకట్పల్లి డివిజన్ జీఎం హరి కృష్ణ నూతనంగా నియమితులైన శుభసందర్భంగా వివేకానంద నగర్ లోని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ల కు శుభాకాంక్షలు తెలిపిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన జలమండలి జనరల్ మేనేజర్లకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,కొత్త బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉండాలని ,క్షేత్ర స్థాయిలో ఉంటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందలని,ప్రజలకు మంచి పనులు చేస్తూ గుర్తింపు పొందాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. జిహెచ్ఎంసి మరియు జలమండలి ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని,విడాలని,మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని,వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడలని,ప్రజలకు మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు ను అందించేలా చూడలని,ఎక్కడ మంచి నీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చూడలని,నిరంతరం మంచి నీటి ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పీఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి, డీజీఎం అమీరుద్దీన్ డీజీఎం నాగప్రియ,డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్లు శ్రీహరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జూన్ 19(వార్తాప్రభ)**:కూకట్ పల్లి నియోజకవర్గం జేఎన్టీయూ లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్,గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి, జేఎన్టీయూ ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు సన్నీ ఇమ్మనుయేల్, రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీణ్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రీ, భార్గవ్, వేణు, చేతన్, పవణ్ తదితరులు పాల్గొన్నారు.



## శారద నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందన



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ)**:హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి, పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శారదా నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శారదా నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ త్రినాద్ అట్లూరి,వైస్ ప్రెసిడెంట్ రమేష్ తిప్పర్తి,జనరల్ సెక్రెటరీ రంగరావు పరుచూరి,జాయింట్ సెక్రెటరీ శ్రీదేవి పొలు,ట్రెజరర్ వీరయ్య వల్లభనేని మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పలు కార్యక్రమాలు.

**బిజెపి నేత రవికుమార్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ)**:శేలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసీద్ బండ బీజేపీ కార్యాలయం లో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్,ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి కలవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ లో నిర్వహించవలసిన బీజేపీ కార్యక్రమాలు,డివిజన్ లోని ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది,రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని,రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని కార్పొరేటర్ గా గెలిపించుకోవాలని రవి కుమార్ యాదవ్ డివిజన్ నాయకులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,డివిజన్ సీనియర్ నాయకులు,కౌన్సిలర్ వెంకటరమణయ్య ,సత్యనారాయణ రాజు,టర్బో శ్రీనివాస్,పాలెం శ్రీనివాస్,పవన్ ,త్రిపాఠి ప్రసాద్ పాత్ర,శివాజీ,రాజు ముదిరాజ్,నవీన్,సురేష్, రామచంద్ర యాదవ్,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యలక్ష్మి పౌండేషన్ వ్యవస్థాపకులు ఫౌండర్ మాణిక్య చారి జన్మదిన వేడుకలు

**జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ**




**జగద్గిరిగుట్ట జూన్ 19 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట భాగ్యలక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫౌండర్ మాణిక్య చారి జన్మదిన వేడుకలు బుధవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట ఏఎస్ఐ నన్నేమియా హాజరయ్యారు. జన్మదినం సందర్భంగా మాణిక్య చారి తన వంతు సహాయంగా దివ్యాంగులకు నిత్యవసర సరుకులను, అలాగే మానసిక వికలాంగుడికి ఒక సంవత్సరం సరిపడా డైపర్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన జన్మదిన వేడుకల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రంలో భాగ్యలక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, అశోక సంఘం అధ్యక్షులు ఏసుబాబు, మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, రమ, విజయ్ శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ జూన్ 19 (వార్తాప్రభ)**: దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి అన్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగ, ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి అడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు శిల్పా మోహన్ తో కలిసి హాజరయ్యారు.